ప్రజాజ్యోతి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
మంగళవారం 18 నవంబర్ 2025 | పేజీలు : 10



## వీపనగండ్ల మండలానికి మంత్రి రాక

కొల్లాపూర్ నవంబరు 17 ప్రజా జ్యోతి రేపు మధ్యాహ్నం 12 గంటలకు వీపనగండ్ల మండల కేంద్రంలో కాల్వరాల గోవర్ధనగిరి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మరియు టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరు కానున్నారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు హాజరు కానున్నారు.



# బాలల స్వరం ప్రభుత్వానికి వినిపించేందుకు 'లిసెన్ టు చిల్డ్రన్'

- నవంబర్ 20న జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమం
- యూనిసెఫ్ సహకారంతో 22 కేంద్రాల్లో నిర్వహణ
- బాలల హక్కులు, సమస్యలు, సూచనలు ప్రత్యక్షంగా వినడమే ప్రధాన లక్ష్యం



2లో

# ఇండ్లను నిర్మించుకునేలా లబ్దిదారులను ప్రోత్సహించాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



2లో



## నూతన బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**కల్వకుర్తి, నవంబర్ 17 ( ప్రజా జ్యోతి ) :** కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో సోమవారం రెండు ఆర్టీసీ నూతన బస్సులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఉచిత బస్ ప్రయాణం ద్వారా మహిళలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది అన్నారు.అలాగే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రయాణికులు అధికంగా ఉన్న ప్రాంతల్లో ఆర్టీసీ బస్సులు నడపాలని, ఇబ్బందులు లేకుండా నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్,రీజినల్ మేనేజర్ సంతోష్ కుమార్, డిపో మేనేజర్, మున్సిపల్ కమిషనర్ మహ్మమద్ షేక్,మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మాజీ కౌన్సిలర్ల గోరటీ శ్రీను, ఎజాస్, పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామకాంత్, నాయకులు సంజీవ్ యాదవ్, బచ్చు రామకృష్ణ, భూపతిరెడ్డి, పాండురంగారెడ్డి,రేష్మ బేగం, దున్న భాస్కర్, మేకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల స్వరం ప్రభుత్వానికి వినిపించేందుకు 'లిసెన్ టు చిల్డ్రన్'

**మహబూబ్ నగర్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఈ నెల 20న జిల్లాలో 'లిసెన్ టు చిల్డ్రన్' కార్యక్రమాన్ని యూనిసెఫ్ సహకారంతో ప్రయోగాత్మకంగా నిర్వహించనున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తెలిపారు. సోమవారం జరిగిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో ఆయన కార్యక్రమం లక్ష్యాలను వివరించారు.

అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, "పిల్లలు కూడా వ్యక్తులే. వారికి హక్కులు ఉంటాయి. పిల్లల నుంచే విని, వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకొని, వాటిని విభాగాలవారీగా పరిష్కరించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం" అని పేర్కొన్నారు. మహిళా - శిశు సంక్షేమ, విద్యా, పంచాయతీ, వైద్య, పోలీసు తదితర శాఖల సమన్వయంతో పిల్లలకు రక్షణ, హక్కుల భద్రత, సమగ్ర అభివృద్ధి సాధనకు ఈ ప్రాజెక్ట్ దోహదం చేస్తుందని తెలిపారు.

జిల్లాలో మొత్తం 17 మండలాలు, 3 మున్సిపాలిటీలలో కలిపి 22 కేంద్రాల్లో నవంబర్ 20న ఈ కార్యక్రమం జరుగనుంది. ప్రతి మండలం, మున్సిపాలిటీ పరిధిలో మూడు చొప్పున కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ వివరించారు.

### 60 మంది పిల్లలతో నాలుగు ప్రత్యేక గ్రూపులు

ఈ కార్యక్రమంలో 12 - 18 సంవత్సరాల మధ్య వయస్సు గల 60 మంది పిల్లలను నాలుగు గ్రూపులుగా విభజించనున్నారు. 12 -15 ఏళ్ల బాలురు - 15 మంది,12-15 ఏళ్ల బాలికలు 15 మంది,16-18 ఏళ్ల బాలురు - 15 మంది,16-18 ఏళ్ల బాలికలు - 15 మంది వుంటారు. ప్రతి గ్రూపుకు ముగ్గురు టీచర్లు సంధానకర్తలుగా వ్యవహరించనున్నారు. వారితో పాటు పంచాయతీ కార్యదర్శులు, మహిళా - శిశు సంక్షేమ అధికారులు, మండలఅధికారులు తదితర శాఖల ప్రతినిధులు పాల్గొంటారు. బడి మానేసినవారికి, వలస పిల్లలకు కూడా అవకాశం ఉంది గ్రూపుల్లో సాధారణ పిల్లలతో పాటు బడి మానేసిన పిల్లలు

వలస పిల్లలు ప్రత్యేక అవసరాలు గల పిల్లలు అనాథ పిల్లలను కూడా తప్పకుండా చేర్చాలని సూచించారు.

సంధానకర్తలు స్నేహపూర్వక వాతావరణంలో పిల్లలతో మాట్లాడి, వారికి ఇచ్చిన ప్రశ్నావళి ఆధారంగా వారి సూచనలు, సమస్యలను నమోదు చేయనున్నట్లు తెలిపారు.

సజెషన్ బాక్స్, హెల్ప్‌లైన్ కూడా ఏర్పాటు

కార్యక్రమం భాగంగా మున్సిపల్ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాల్లో సజెషన్ బాక్స్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పిల్లలు తమ సమస్యలు, సూచనలను ఈ బాక్స్‌లలో అందించవచ్చు.

అదనంగా వాట్స్ ఆప్ హెల్ప్‌లైన్ నంబర్ 9154784095 ద్వారా కూడా పిల్లలు తమ అభిప్రాయాలు పంపవచ్చు. ఈ కార్యక్రమం కోసం ఇప్పటికే జిల్లా, మండల స్థాయిలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ అధికారిణి జరీనా, జడ్పీ సీఈఓ వెంకట రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్17:**నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ప్రోత్సహించి వారికి మంజూరైన ఇండ్లను త్వరితగతిన నిర్మించుకునేలా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. సోమవారం ఆమె నర్వ మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, నర్వ యాస్పరేషన్ బ్లాక్ పై ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో నర్వ మండలం జిల్లాలోని మిగతా మండలాల కంటే చివరి స్థానంలో ఉందని అసహనం వ్యక్తం చేశారు. మండలానికి మొత్తం 308 ఇండ్లు మంజూరు కాగా వాటిలో 170 ఇండ్ల నిర్మాణాలకు ముగ్గు వేశారని, 98 బేస్ మెంట్ దశలో, 10 స్లాబ్ దశలో, మరో 17 గోడల దశలో కొనసాగుతున్నాయని తెలుపుతూ.. త్వరితగతిన నిర్మాణాలలో వేగం పెంచేలా పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రత్యేక అధికారి లబ్ధిదారులను మోటివేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. జులై నెలలో ప్రక్రియ మొదలైనా..నేటికి నర్వ మండల ప్రగతి సాధించక పోవడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించడం ద్వారా నిర్మాణాల్లో వేగం పెరిగే అవకాశం ఉందని చెప్పారు. లబ్ధిదారులకు ఏమైనా ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. మహిళా సంఘాలు, పీఎం ఈజీపీ, శ్రీనిధి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించి ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకునేలా వారికి ప్రోత్సాహం అందించాలన్నారు. ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణంతో పాటు ఇంకుడు గుంత ఏర్పాటు తప్పనిసరి అని, ఒక్కో ఇంటికి 6 మొక్కలను అందజేయాలన్నారు. అయితే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వం కొత్త జీవో ను జారీ చేసిందని, ఆ జీవో ప్రకారం 30 స్క్వేర్ యార్డ్స్ స్థలం ఉన్న వారికి జీ ప్లస్ ఇల్లు నిర్మించుకునేలా వెసులుబాటు కల్పించిందని హౌసింగ్ పీడీ శంకర్ నాయక్



తెలిపారు.

### యాస్పరేషన్ బ్లాక్ కార్యకలాపాలను పర్యవేక్షణ చేయాలి

జిల్లాలో యాస్పిరేషన్ బ్లాక్ కింద ఎంపికైన నర్వ మండలంలో నీతి అయోగ్ మార్గ దర్శకాల ప్రకారం అన్ని అంశాలలో ప్రగతి అందించేందుకు సంబంధిత అధికారులు ప్రణాళిక ప్రకారం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మార్గ దర్శకాల ప్రకారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వారానికోసారి సందర్శించాలని, గర్భిణీలు, బాలింతలకు సరైన న్యూట్రిషన్ పోషక విలువలు కలిగిన పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. శ్యామ్ మ్యామ్ పిల్లల పెరుగుదలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. యాస్పిరేషన్ బ్లాక్ నీతి అయోగ్ పరిధిలోని ప్రతి పాఠశాల, అంగన్ వాడీ కేంద్రాలలో కిచెన్ గార్డెన్ తప్పని సరిగా ఉండాలన్నారు. సేంద్రీయ వ్యవసాయం కోసం రైతులకు 15 లక్షలు మంజూరు అయినట్లు కలెక్టర్ ప్రకటించారు. యాస్పిరేషన్ బ్లాక్ పరిధిలో ఆయా శాఖల అధికారులు సమన్వయం తో పనిచేస్తేనే ప్రగతి సాధ్యం అవుతుందని చెప్పారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలలో ఏ ఎక్స్ ఎల్ ల్యాబ్ ల ఏర్పాటు కోసం , నర్వ కేజీబీవి పాఠశాలకు సోలార్ కిచెన్ కోసం 58 లక్షలు మంజూరైనట్లు కలెక్టర్ వెల్లడించారు. కాగా నీతి అయోగ్ లో నర్వ మండలం ఎంపిక కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అని ఆమె పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో ఇన్నోవేటివ్ ప్రాజెక్టు కింద నర్వ ఎంపిక కావడం పట్ల కలెక్టర్ అభినందనలు తెలిపారు. సమీక్షలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, డిఆర్డిఓ మొగులప్ప, డిప్యూటీ డీ అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ, ఎంపీడీవో శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారినీ, సిడిపివో, ఎంఈవో, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# డిసెంబర్ రెండో వారంలో సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్

కొల్లాపూర్ నవంబర్ 17 ప్రజా జ్యోతి

స్థానిక సంస్థల ఎన్నికలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమయ్యింది డి ఈ సి రెండో వారంలో షెడ్యూల్ ఇచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఆ తరువాత నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సమాచారం తొలుత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి అనంతరం ఎంపీటీసీ జడ్పీటీసీ ఎలక్షన్లకు వెళ్లాలని సర్కార్ సమాచారం బీసీలకు 42% రిజర్వేషన్లకు చట్టపరంగా ఆటంకం ఏర్పడడంతో పార్టీ పరంగానే రిజర్వేషన్లు అమలు చేసే ఆలోచన సమాచారం.

# 2026 నుంచి ట్రాఫిక్ రూల్స్ మారుతున్నాయి



**కొల్లాపూర్ నవంబర్ 17 ప్రజా జ్యోతి.**

2026 సంవత్సరము జనవరి ఒకటి నుంచి తెలంగాణ ప్రభుత్వ ట్రాఫిక్ పోలీస్ శాఖ రూల్స్ మార్పిడి చేసే వినికిడి బైకు నడిపే యజమానులకు జాగ్రత్త పాటించాలి ఎందుకంటే ట్రాఫిక్ నిబంధనలు తిస్కరిస్తే మీ యొక్క లైసెన్సును మూడు నెలల పాటు రద్దు చేసే అవకాశాలు ఉన్నాయి. రెండు చక్రాల వాహనాలకు కొత్త నిబంధనలు తప్పకుండా పాటించాలి రోడ్డుపైన 40 శాతం ప్రమాదాలు రెండు చక్ర వాహనాల వల్ల జరుగుతున్నాయని ప్రభుత్వ ఆలోచనలు అందువలన భద్రత కోసం ప్రభుత్వము రెండు చక్ర వాహనాలపై కఠిన నిబంధనలు అమలు చేసే ఆలోచన ఉన్నది మీ దగ్గర ఉన్న ప్రతి బైకు రెండు బి ఐ ఎస్ సర్టిఫైడ్ హెల్మెంట్ తప్పనిసరిగా ఉండాలి. వచ్చే సంవత్సరం జనవరి 1 నుంచి బైక్ నడుపుతున్న డ్రైవరు వెనక కూర్చున్న ప్రయాణికులు ఇద్దరు ఎలిమెంటు తప్పనిసరిగా ధరించాలి రెండు చక్ర వాహనాలు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి ఏబిఎస్ అంటి బ్రేక్ సిస్టం తప్పనిసరిగా ఉండాలి. బైకులు నడుపుతున్న యజమానులు యువకులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలి ప్రభుత్వ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఆదేశాల సమాచారం. ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం తీసుకుంటున్న జాగ్రత్తలు ఆలోచనలు చేస్తున్న విషయం.

# మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూతనిస్తున్న ఐక్యత ఫౌండేషన్

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

## 300 మంది మహిళలకు ఉద్యోగావకాశాల కల్పన



కల్వకుర్తి, నవంబర్ 17 ( ప్రజా జ్యోతి ) : మహిళలకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి చేయూతనిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. సోమవారం తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో వంగూరు మండలం కొండారెడ్డి పల్లి గ్రామంతో పాటు కల్వకుర్తి, ఆమనగల్, మండలాల నుండి 71 మంది మహిళలు ఇంటర్వ్యూ ల ప్రక్రియ పూర్తి చేసుకొని ఉద్యోగాల్లో చేరుతున్న సందర్భంగా కంపెనీని సందర్శించి మహిళలకు అభినందనలు తెలిపిన ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఉద్యోగాలు చేయడం వలన కుటుంబ ఆర్థిక స్థితి మెరుగై, పిల్లల చదువు,వైద్య,గృహ అవసరాలపై భారం తగ్గుతుంది, ఆత్మవిశ్వాసం పెరిగి, కుటుంబ పరిస్థితులను నిర్ణయించడంలో మహిళలు కీలకపాత్ర పోషించగలుగుతున్నారు, సమాజంలో మరింత గౌరవం,గుర్తింపు లభిస్తుందన్నారు. ఒక మహిళ ఉద్యోగంలో చేరడం అంటే,ఆమె ఒక్కరే కాదు,ఒక కుటుంబం మొత్తానికి గొప్ప ఆర్థిక భరోసానిస్తున్నట్టు అని తెలిపారు. ఇప్పటికే 300 మంది ఉద్యోగాల్లో చేరి విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళలు ఉద్యోగాల్లో చేరి వారి కుటుంబాలకు చేయుతగా నిలుస్తున్నందుకు సంతోషంగా ఉందని,ఇలాంటి కార్యక్రమాలు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ముందు ముందు ఇంకా కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులతో,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శేఖర్,శ్రీపతి,కళ్యాణ్ పాటు తదితరులు పాల్గొన్నారు.

# జలశక్తి జల అభియాన్ 1.0 లో మహబూబ్‌నగర్‌కు జాతీయస్థాయి 3వ స్థానం

## ఈ నెల 18న ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు స్వీకరించనున్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, డీఆర్‌డీఓ నర్సింహులు





**మహబూబ్ నగర్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

2024 25 ఆర్థిక సంవత్సరానికి గాను అమలు చేసిన జలశక్తి – జల అభియాన్ 1.0 కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా జాతీయస్థాయిలో 3వ కేటగిరీలో 3వ స్థానం సాధించింది. ఈ సందర్భంగా మంగళ వారం 18న ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, జలశక్తి శాఖ కేంద్ర మంత్రి పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, డీఆర్‌డీఓ నర్సింహులు అవార్డును స్వీకరించనున్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ.జి.ఎస్ ద్వారా చేపట్టిన నీటి సంరక్షణ కార్యక్రమాలు – ఇంకుడు గుంతలు, పర్కులేషన్ ట్యాంకులు, చెక్‌డ్యాంలు, నీటి సంరక్షణ పనులు, ఫారం పాండ్లు మొదలైనవి – ఈ విజయానికి కారణమయ్యాయి.

# గచ్చుబావి అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తా

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**కల్వకుర్తి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి) :** భక్తులకు అవసరమైన వసతులు కల్పించడంతోపాటు, పురాతన ఆలయం గచ్చు బావి అభివృద్ధికి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. అతి పురాతన శివాలయం వద్ద ఉన్న గచ్చు బావిలో పేరుకపోయిన మట్టితీత, బావి పరిసరాలను శుభ్రం చేసే పనులు గతవారం రోజులుగా శ్రమదానం చేస్తు శివ భక్తులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు, పట్టణ యువత ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం ఎమ్మెల్యే స్థానిక నాయకులతో పరిశీలించి, శ్రమదానంలో పాల్గొన్నారు. ఆనంతరం మాట్లాడుతూ పురాతన ఆలయాలను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఆలయ పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులను త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మున్సిపల్ కమిషనర్ మహ్మమద్ షేక్,మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మాజీ కౌన్సిలర్ల గోరటీ శ్రీను, ఎజాస్, పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామకాంత్, నాయకులు సంజీవ్ యాదవ్, చిన్న రాంరెడ్డి,పాండురంగారెడ్డి, జమ్ముల శ్రీకాంత్, దున్న భాస్కర్, మేకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తులసి మాత పూజలు

**అచ్చంపేట నవంబర్ 17 (ప్రజా జ్యోతి)** శ్రీ ఆంజనేయ అయ్యప్పస్వామి దేవాలయం ఉత్తర కోనేరు ప్రాంగణంలో అంజనీమాత సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం మహిళలు తులసీమాత పూజను నిర్వహించారు. శాస్త్రోక్తంగా జరిగిన ఈ పూజా కార్యక్రమలో తులసి కోటను పూలతో అలంకరించి శ్రీ సత్యనారాయణ స్వామి చిత్రపటాన్ని ఉంచారు. కోట చుట్టూ రంగులతో ముగ్గులేసి చుట్టూరా దీపాలను వెలిగించారు. తులసీమాత పాటను ఆలపిస్తూ మంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమంలో అంజనీమాత సేవాసమితి అధ్యక్షురాలు రాజపుత్ర సునీతాబాయి , శివ్వా కృష్ణవేణి , ఓబులశెట్టి హేమలత , భూపని చంద్రకళ , హైమావతి ,మంజుల , సీతమ్మ , కవిత ,వెంకటమ్మ ,

## ఉమామహేశ్వర క్షేత్రాన్ని అభివృద్ధి పరచడమే లక్ష్యం ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట నవంబర్ 17( ప్రజా జ్యోతి)** శ్రీశైల ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వర ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పట్టడమే తమ ఏకైక లక్ష్యం అని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. సోమవారం కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా ఉమామహేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ మాట్లాడుతూ ఉమామహేశ్వర దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్రణాళికతో అభివృద్ధి చేయడం జరుగుతుంది ఈరోజు నుండి శ్రీ ఉమామహేశ్వరానికి దర్శించుకునే భక్తులకు ఉచితంగా స్వామివారిని దర్శించుకునే అవకాశం కల్పించే నట్టు ఆయన వ్యాఖ్యానించారు.త్వరలోనే ఫారెస్ట్ టోల్ గేట్ ను ఎత్తివేయడం జరుగుతుంది గత కొన్ని రోజుల క్రితం భారీ వర్షాలు తుఫాను కారణంగా ఉమామహేశ్వర క్షేత్రం నందు కొండ చర్యలు విరిగిపడి కార్యనిర్వాహక అధికారి కార్యాలయం యాగశాల మొదలైనవి ధ్వంసం కావడం జరిగింది, వాటిని త్వరలోనే కూల్చి కొత్తవి ఏర్పాటు చేయడానికి ఇప్పటికే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. సంబంధిత శాఖ అధికారులు మంత్రులు దృష్టికి తీసుకెళ్లి ఉమామహేశ్వర దేవాలయం పర్యాటక రంగానికి టూరిజం డెవలప్మెంట్ కు అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి తమ వంతుగా కృషి చేయడమే ఏకైక లక్ష్యం అన్నారు ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ బీరం మాధవరెడ్డి, మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ నరసింహారావు ఆలయ ఈవో శ్రీనివాసరావు పాలకమండలి డైరెక్టర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

# పెండింగ్ లేకుండా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం చేయాలి

### అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశాలు

### ప్రజలు సుదూర ప్రాంతాల నుండి వచ్చి దరఖాస్తులు సమర్పణ




**మహబూబ్ నగర్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సుదూర ప్రాంతాల నుండి ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజల ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా తక్షణ పరిష్కారం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తుదారుల సమస్యలను అడిగి తెలుసుకొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ప్రజలు అనేక సమస్యలను వివరించే నేపథ్యంలో, అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్ చేస్తున్నామని అధికారులు తెలిపారు.

తదుపరి జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తుల్లో మూడు నెలలకు పైబడిన పెండింగ్‌లను శాఖల వారీగా సమీక్షించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా బాధ్యతగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. నషా ముక్త్ భారత్ అభియాన్‌కు 5 ఏళ్లు - సామూహిక ప్రతిజ్ఞ, అవగాహన కార్యక్రమాలు

**అమృత్ సర్ ప్రత్యక్ష ప్రసారానికి జిల్లా స్థాయి ఏర్పాట్లు**

నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రారంభించి ఐదేళ్లు పూర్తైన సందర్భంగా కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పంజాబ్ రాష్ట్రం అమృత్ సర్‌లో నేడు 'డ్రగ్స్‌కు నో చెప్పాలి' అంటూ సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లాలో డ్రగ్స్ వాడకంతో కలిగే హానికర ప్రభావాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ధర్మాపూర్‌లోని జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా స్థాయి సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించగా, అమృత్ సర్ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.కార్యక్రమం లింక్‌ను అన్ని శాఖలకు పంపిస్తున్నామని, స్వయం సహాయక సంఘాలు, అంగన్‌వాడీలు, పాఠశాలలు, కళాశాలలు కూడా లింక్ ద్వారా కార్యక్రమాన్ని వీక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా 'డ్రగ్స్ నో చెప్పండి' పోస్టర్‌ను శివేంద్ర ప్రతాప్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సీఈఓ వెంకట రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరును విద్యా ఆరోగ్య హబ్‌గా మార్చుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

### విద్యా రంగంలో రెండు సంవత్సరాల మార్పులు ఇప్పుడు ఆరోగ్య సేవల విస్తరణపై దృష్టి, వైఎస్ఆర్ కిట్ ప్రారంభం



**మహబూబ్ నగర్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

మహబూబ్‌నగర్ పాలమూరు ప్రాంతాన్ని విద్యా హబ్‌గా తీర్చిదిద్దడంలో గత రెండేళ్లుగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చేపట్టిన కార్యక్రమాలు విశేష ఫలితాలను ఇస్తున్నాయి. ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధి నుండి కొత్త అవకాశాల సృష్టి వరకు, జిల్లాలో విద్యా ప్రమాణాలు పెంపొందేలా తీసుకున్న చర్యలు పాలమూరు యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు డిజిటల్ క్లాసురూమ్‌లు, ప్రాథమిక వసతుల మెరుగుదల, గురుకులాల అభివృద్ధి, ఉన్నత విద్యాసంస్థ విస్తరణ, ఇలాంటి అనేక చర్యలు రెండు సంవత్సరాల కాలంలో అమలు చేసినట్లు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. విద్య రంగాన్ని బలోపేతం చేసి భవిష్యత్తు మూడేళ్లలో ఆరోగ్య రంగాన్ని సేవా దృక్పథంతో అభివృద్ధి చేయడం ఎమ్మెల్యే ప్రధాన లక్ష్యంగా ప్రకటించారు.

ఈ దిశగా ఇటీవల ప్రారంభించిన వైఎస్ఆర్ కిట్ కార్యక్రమం తల్లీబిడ్డల ఆరోగ్య రక్షణకు కీలకంగా ఉండనుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు అవసరమైన సామగ్రి, పోషకాహారం, వైద్య సహాయక పరికరాలు అందించే ఈ కిట్ ప్రారంభంతో పాలమూరు ప్రాంతంలో మాతృ-శిశు ఆరోగ్య సేవలకు కొత్త దిశ ఏర్పడుతుందని వైద్యశాఖ అధికారులు భావిస్తున్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పాలమూరు అభివృద్ధి కోసం విద్య-ఆరోగ్య రంగాలే పునాది అని, ఈ రెండు రంగాలను సమగ్రంగా బలోపేతం చేసే ప్రణాళికను అమలు చేస్తున్నామని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల్లో జిల్లా ఆసుపత్రుల మౌలిక సదుపాయాలు, వైద్య సేవలు, డయాగ్నస్టిక్ ల్యాబ్స్, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ఆధునీకరణకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు.పాలమూరు అభివృద్ధిలో విద్య-వైద్య రంగాల పురోగతి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెడుతుందని, ప్రజలతో కలిసి ప్రతి సేవలో నాణ్యత పెంపునకు కృషి చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు.



## పోలీసుల స్పందనతో సమస్యలకు పరిష్కారం

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):** ప్రతి సోమవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 10మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కు ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సోమవారం పోలీస్ ప్రజావాణిలో మొత్తం 10 ఫిర్యాదులు రాగా అందులో భూతగాదాల ఫిర్యాదులు 1, భార్యభర్తల పిర్యాదులు 6, పరస్పర గొడవలు 3 సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రొసిడింగ్ కాపీలు అందజేత.



**కొల్లాపూర్ నవంబర్ 17 ప్రజా జ్యోతి** పెంట్లవెల్లి మండలం గోబలాపురం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాఫీలను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామపంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలు అందజేశారు. అనంతరం పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలంగాణలో ప్రతి పేదవాడికి ఇల్లు ఉండేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా హార్ధులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న బొలెరో వాహనం పట్టివేత:టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్17** :నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌక్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీల సమయంలో ఒక బొలెరో వాహనాన్ని పట్టుకొని పరిశీలించగా ఆ వాహనంలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు తెలిసి, డ్రైవర్ చిట్టిమోల్ల రమేష్ తండ్రి భీమప్ప,దామరగిద్ద మండలం, ఉల్లిగుండం గ్రామంకు చెందిన వ్యక్తి, వల్లంపల్లి నుండి జాజపూర్ వైపు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సమయంలో పట్టుకోవడం జరిగింది అని ఎసై తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాంమని అన్నారు.అక్రమ రవాణా చేసిన బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# రోడ్లపై పార్కింగ్‌కు నివారణకు షాపుల యజమానులకు అవగాహన అవసరం

**- షాపుల ముందర వాహనాల అక్రమ పార్కింగ్‌పై హెచ్చరిక**

**- ప్రజా రాకపోకలకు అడ్డంకులు లేకుండా చర్యలు**

**- జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసుల చర్యలు- ట్రాఫిక్ ఎస్సై సురేందర్**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):** వనపర్తి పట్టణంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు సోమవారం షాపుల యజమానులతో రోడ్లపై పార్కింగ్ నియమాలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజా రవాణాకు అడ్డంకులు కలగకుండా ఎలా ఉండాలనే అంశాలపై వనపర్తి జిల్లా ట్రాఫిక్ ఎస్సై సురేందర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ శాఖ అధికారులు వ్యాపారులకు పార్కింగ్ నియమాలను వివరించడంతో పాటు, రహదారులు నియమాలను పాటించడం వ్యాపారుల సామాజిక బాధ్యతని అందుకు షాప్ యజమానులు కూడా స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ సమాజం కోసం రోడ్డు, రోడ్డు కోసం నియమాలు అవసరమన్నారు. షాపుల ముందు వాహనాలు నిలిపివేయడం వల్ల రోడ్లు బ్లాక్ అయి అత్యవసర సేవలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని అందరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గి, పట్టణం మరింత క్రమబద్ధంగా మారుతుందన్నారు. ముందుగా అవగాహన చేపట్టి తర్వాత అమలు ఇది మా విధానం అని అన్నారు. కానీ, తరచూ తప్పులు పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తప్పవనీ, రోడ్డు సంస్కృతి మారితేనే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయన్నారు. పోలీసులు మాత్రమే కాదు, ప్రతి పౌరుడు, వ్యాపారి కూడా బాధ్యతతో ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తల్లితండ్రులు,వయోవృద్ధుల పై అవగాహన సదస్సు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 17:** మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఇటిక్యాల మండలంలో లోని ఇటిక్యాల, ఎర్రవల్లి, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు మరియు అంగన్వాడీ టీచర్స్ కు తల్లితండ్రు లకు వయోవృద్ధుల చట్టాలపై అవగాహన కార్యక్రమం. ఈ కార్యక్రమానికి హాజరైన గద్వాల్ జిల్లా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..సమాజంలో తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది కానీ పిల్లల మీద ప్రేమ వల్ల కుటుంబ ప్రతిష్ట దిగజారుతుందన్న భయం వల్ల కేసు లావాదేవీలను నడిపేందుకు ఎంతో కాలాన్ని డబ్బును వెచ్చించవలసి రావడం వంటి కారణాలతో చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలపై ఈ రకమైన కేసులను వేయడం లేదు. అందుకే పెద్దవారికి అవసరమైన పోషణ సంరక్షణ విషయాలలో సులభమైన వేగవంతమైన న్యాయ సహాయాన్ని అందించేందుకు న్యాయస్థానాలతో సంబంధం లేని ప్రత్యేక చట్టం తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 తీసుకురావడం జరిగింది.అలాగే టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉంది దీనిని కూడా ఉపయోగించుకోవచ్చు అని చెప్పారు కాబట్టి గ్రామంలో ఉండే ప్రతి ఒక్కరుకు ఈ యొక్క చట్టాన్ని ఈయొక్క చట్ట నియమాలు ప్రతి ఒక్కరికి తెలియజేయాలి కాబట్టి గ్రామంలో కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు గ్రామంలో ఉండే వయోవృద్ధులు మరియు తల్లితండ్రులకు చట్టాలు చెరవేయాలని చెప్పడం జరిగింది.అలాగే బాల్య వివాహాలు గురించి అవగాహన కల్పించారు ఎవరైనా చిన్న వయస్సులో అనగా అమ్మాయికి 18సం, అబ్బాయికి 21సం, నిండక ముందే ఎవరైనా పెళ్లి చేసినట్లయితే లేదా చేయాలని చూసినా 1098 సమాచారం ఇవ్వాలని చెప్పడం జరిగింది.కాబట్టి బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంటుంది అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి, ఇటిక్యాల తహసీల్దార్ నరేష్,బద్రప్ప,ఎంపీడీఓ అజర్ మొహినిద్దీన్, ఎంపీఓ సునీల్,ఎంఇఓ అమీర్ పాషా,మెడికల్ ఆఫీసర్ శరణ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ జయమ్మ,పరమేశ్వరి, సిహెచ్ఎల్ సూపర్వైజర్ నవీన్,కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# విత్తనోత్పత్తితో అన్నదాతలకు అధిక లాభాలు-డాక్టర్ ఎం.వీ నగేష్ కుమార్




నాగర్ కర్నూల్ : 17 నవంబర్ప్రజా జ్యోతి విత్తనోత్పత్తితో అన్నదాతలు అధికంగా లాభలను పొందవచ్చని జయశంకర్ వ్యవసాయ విశ్వా విద్యాలయం సీడ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.వి. నగేష్ కుమార్ అన్నారు. సోమవారం బిజినపల్లి మండల పరిధిలోని మహదేవునిపేట గ్రామంలో రైతు పొలాలను సందర్శించి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లోనే నాణ్యమైన విత్తనోత్పత్తి చేపడితే అధిక లాభాలు ఆర్జించవచ్చున్నారు.మహిళా రైతు విజయ పోలంలో తాము పంపిణీ చేసిన కేఎన్ఎం-1638 అనే వరి రకం పంటను పరిశీలించి విత్తనోత్పత్తి ద్వారా కలిగే లాభాలగురించి వివరిస్తూ నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 1044 మంది ఉత్తమ రైతులను గుర్తించి ఉచితంగా కేఎన్ఎం-1638 వరి విత్తనం అందజేసి విత్తనోత్పత్తిని ప్రోత్సహిచామన్నారు. విత్తనోత్పత్తి చేపట్టే విత్తన రకం,పంట కాలం,నీటి వినియోగం,తెగుళ్ళను తట్టుకునే రకాలను ఎంపికచేసుకొని విత్తుకోవాలని అన్నారు. విత్తనోత్పత్తి సాగులో తీసుకోవల్సిన జాగ్రత్తలను, యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించి విత్తనోత్పత్తి ద్వారా రైతులకువిత్తన ఖర్చులు తగ్గడంతో పాటు కల్తీలేని నాణ్యమైన విత్తనం సాగు చేసుకోవడం ద్వారా అధిక దిగుబడులతో అధికంగా ఆదాయం పొందవచ్చున్నారు. పాలెంలో ఆర్.ఏ.ఆర్.ఎస్ ఏ.డీ.ఆర్ డా:ఎల్.కృష్ణ మాట్లాడుతూ యాసంగిలో సాగు చేసే వివిధ పంటల్లో తీసుకోవల్సిన తెగుళ్లనివారణ,చేపటాల్సిన జాగ్రత్తలను,సస్య రక్షణ చర్యలను వివరించారు.రైతులకు వివిధ పంటలసాగులో సందేహాలు ఉన్నా వ్యవసాయ శాస్త్రవేత్తలను కలిసి నివృత్తి చేసుకొని లాభదాయకమైన పంటలను సాగు చేయాలన్నారు.అనంతరం కే.వీ.కే కోఆర్డి నేటర్ డాక్టర్ శ్రీదేవి,మాట్లాడుతూ రైతు సోదరులు సాగులో సమయాను- సారంగా వాతావరణ మార్పులకు అనుగుణంగా సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కే.వీ.కే శాస్త్రవేత్తలు డాక్టర్ బి.రాజశేఖర్ ఉన్నారు.

## కొల్లాపూర్ నుండి ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు పంచముఖి హనుమాన్ యాత్ర



కొల్లాపూర్ నవంబర్ 17 ప్రజా జ్యోతి పట్టణ ప్రజలకు మరియు పరిసర గ్రామాల ప్రజలందరికీ ఆర్టీసీ డిపో మేనేజర్ తెలియజేయడమేమనగా 20/11/2025అమావాస్య గురువారము రోజు ఉదయం 11 గంటలకు కొల్లాపూర్ బస్టాండ్ నుండి ఎక్స్ప్రెస్ బస్సు బయలుదేరి పంచ ముఖి హనుమాన్ దేవాలయము సాయంకాలం ఐదు గంటలకు చేరుకోబడును అక్కడ స్వామివారి రథోత్సవం మరియు దర్శనం తర్వాత మంత్రాలయం బయల్దేరి అక్కడ స్వామివారి రథోత్సవం మరియు దర్శనం తర్వాత తిరిగి పంచముఖి హనుమాన్ దగ్గర నిద్ర చేసి మరుసటి రోజు తెల్లవారుజామున 3 గంటలకు బయలుదేరి జోగులాంబ అమ్మవారి దర్శనం తర్వాత తిరిగి కొల్లాపూర్ 11 గంటలకు చేరుకోబడును ఇట్టి ప్రయాణానికి పెద్దలకు రాను పోను ఒక్కొక్కరికి 800/- రూపాయలు పిల్లలకు ఒక్కరికి 500 రూపాయలు నిర్ణయించడం జరిగినది. ఈ స్పెషల్ బస్సులో టికెట్ కావాల్సినవారు ముందుగా డబ్బులు చెల్లించి సీటును రిజర్వేషన్ చేసుకోగలరని మనవి పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 8309029951. 9182294659 కొల్లాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు.

## ప్రజావాణి వినతులను వెంటనే పరిష్కరించాలి

### -పోలీస్ ప్రజావాణి కి 5 వినతులు
### -జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



నాగర్ కర్నూల్ :నవంబర్ 17ప్రజా జ్యోతి ప్రజావాణి వినతులను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడి వినతులు స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల వినతులను పరిశీలించి చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు సూచించారు.ఫిర్యాదు దారుల నుండి భూమికి సంబంధించి 02,తగు న్యాయం గురించి 3 అర్జీలు వచ్చాయని ఎస్ పి కార్యాలయం అధికారులు తెలిపారు. ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ,వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ రఘునాథ్ గారు తెలియజేశారు.

**ఇట్లు పి.ఆర్.ఓ, జిల్లా పోలీస్ కార్యాలయం.**

# గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు మోక్షము ఎప్పుడు

### భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు తమటం సాయికృష్ణ గౌడ్



**కొల్లాపూర్ నవంబర్ 17 ప్రజా జ్యోతి.** ఎంపీడీవో కార్యాలయానికి గ్రామాలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పేర్లు లిస్టు వచ్చినా కూడా గ్రామాలలో ఇండ్లును ఎందుకు మొదలుపెడతలేరని కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలి గ్రామాలకు లబ్ధిదారుల పేర్లు వచ్చినా లబ్ధిదారులకు చెప్పకుండా ఎందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు దాచిపెడుతుందని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు తమటం సాయి కృష్ణ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ ప్రతినిధులు ఆలస్యం ప్రధానమంత్రి ఆవాస్ యోజన వెబ్సైట్లో గ్రామాలలో పేర్లు నమోదు చేస్తున్నారు వచ్చే ఇండ్ల ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వచ్చే ఇండ్ల లేకపోతే ఇందిరమ్మ ఇండ్ల తెలియజేసి గ్రామాలలో లబ్ధిదారులను వెంటనే ఫైనలైజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ డిమాండ్ ఇందిరమ్మ ఇండ్లు కట్టని ఎడల వచ్చిన ఇండ్లను కట్టకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులే గ్రామాలలో అడ్డుకుంటున్నారాని అనంతరం కొల్లాపూర్ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో చేపట్టి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో శేఖర్ రావు సోమ భాస్కర్ గౌడ్ రమేష్ వేణు పరశురాం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలు సోదరా భావంతో మెలగాలి:మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్

### కొత్త పల్లి మండల కేంద్రాన్ని సందర్శించిన మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్17:** నారాయణపేట జిల్లాలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకో వడం కోసం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు గ్రామాల్లో శాంతి–భద్రతల పరిస్థితులను సమీక్షించడం, రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అవగాహన కల్పించడం,మత్తు పదార్థాల నివారణ లక్ష్యంగా మద్దూర్ ఎస్ఐ విజయ్ కుమార్ ఈ రోజు కొత్తపల్లి సందర్శించారు.గ్రామంలో ప్రజలతో ఇంటరాక్ట్ అవుతూ వారి స్థితిగతులు, స్థానిక సమస్యలు, భద్రతా అంశాలు తెలుసు కున్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరగేందుకు అందరూ సహకరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఎలాంటి వివాదాలు, అక్రమాలు, బెదిరింపులు, చర్యలు గమనించిన వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే గ్రామాలలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రజలంతా కలిసి మెలిసి సోదరా భావంతో మెలగాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎవరికైనా ఒత్తిడి, బెదిరింపులు, ప్రలోభాలు ఎదురైతే వెంటనే పోలీస్ శాఖను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. గ్రామంలో సామరస్య వాతావరణం, పరస్పర గౌరవం, చట్టపరమైన అవగాహనపై సూచనలు చేశారు. గ్రామ ప్రజలకు సమస్యలుంటే పై అధికారులతో చర్చించి పరిష్కరించడం జరుగుతది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యం

### పోలీసు సేవలు ప్రజలకు చేరువయ్యేలా చర్యలు
### - గ్రీవెన్స్ డేలో 21 ఫిర్యాదులు



**మహబూబ్ నగర్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డేలో ప్రజల వద్ద నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కరించడమే పోలీస్ శాఖ ముఖ్య ధ్యేయమని జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. జిల్లా కేంద్రంలో సోమ వారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి మొత్తం 21 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు మరింత చేరువగా, పారదర్శకంగా సేవలు అందించడం పోలీస్ శాఖ బాధ్యత అని పేర్కొంటూ, ఫిర్యాదుదారులను మర్యాదపూర్వకంగా స్వాగతించి వారి సమస్యలను పూర్తిగా విని అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి న్యాయం జరిగేలా చూడాలని అధికారి సిబ్బందికి సూచించారు.గ్రీవెన్స్ డేకు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేసి, సమస్య పరిష్కారం అయ్యే వరకు నిరంతర సమీక్ష కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు నేరుగా అధికారుల ముందు తమ సమస్యలు వివరించడం వల్ల పరిష్కారం వేగవంతం అవుతుందని ఎస్పీ పేర్కొన్నారు.

# “భౌతిక దేహాన్ని పూలమాల వేసిన నివాళులు అర్పించిన శ్రీ శైలం 98 జీఓ, నిర్వాసితులు

**-కొల్లాపూర్ నియోజక వర్గం లోని జటప్రోల్ గ్రామంలో జరిగిన బహిరంగ సభలో శ్రీశైలం 98 జీఓ ఉద్దేశించి మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ అమలు దిశగా పురోగతి లేకపోవడం నిర్వాసితుల్లో తీవ్ర అసంతృప్తి కలిగించింది**

**చిన్నంబావి నవంబర్ 17 (ప్రజాజ్యోతి) రిపోర్టర్**

చిన్నంబావి మండలం లోగల గూడెం గ్రామానికి చెందిన సింగోటం విష్ణు సాగర్ నిన్న సాయంత్రం కాలం అకాల మరణం చెందారు హార్ట్ స్ట్రోక్ (గుండెపోటుతో) మృతి చెందారు ఈరోజు విషయం తెలుసుకొని ఉమ్మడి జిల్లాల శ్రీశైలం నిర్వాసితులు కమిటీ సభ్యులు గూడెం గ్రామానికి వెళ్లి ఆయన భౌతిక దేహాన్ని పూలమాల వేసి నివాళులు అరిపించి వారి కుటుంబాన్ని పరామర్శించారు కుటుంబ సభ్యులకు అధైర్యపడొద్దని అన్నారు...విష్ణు సాగర్ గారు శ్రీశైలం నిర్వాసితుల ఉద్యోగుల గురించి ఎప్పుడు వస్తాయని అడిగేవాడు ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు...విష్ణు సాగర్ గూడెం గ్రామానికి చెందిన ఒక నిర్వాసితుడు దాదాపు 40 సంవత్సరాలుగా ఉద్యోగం కోసం ఎదురుచూస్తూ, తీవ్ర నిరాశతో గుండెపోటుకు గురై అకాల మరణం చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సందర్భంగా నిర్వాసితుడు గోవిందు మాట్లాడుతూ

“నిర్వాసితులు ఇలా ఒక్కొక్కరుగా ఉద్యోగాల కోసం ఎదురు చూసి ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పుడిప్పుడు వెలుగులోకి వస్తున్న చిన్న ఆశలూ సల్లగిల్లిపోతున్నాయి. గత కొన్నేళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ ఉద్యోగాలు రాకపోవడం వల్ల చాలామంది మానసిక ఒత్తిడికి గురై గుండెపోటుతో మరణిస్తున్నారు” అని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆయన మరోమారు హెచ్చరిస్తూ“ఇలా జరుగడానికి ప్రభుత్వాలే కారణమని మేము భావిస్తున్నాము. మేము ఎవరూ పెద్దగా కోరుకోవడం లేదు%ౌ% మా హక్కుగా ఉన్న జీవో 98ని అమలు చేసి మాకు మా న్యాయం చేయాలి. ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తూ నిర్వాసితులు మరణాలు పొందడం చాలా బాధాకరం. ఇకనైనా ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి”అని విన్నవించారు.



నిర్వాసితుల కుటుంబాల్లో అసహనం, ఆందోళన పెరుగుతున్న తరుణంలో జీవో 98ను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు తదుపరి “డాగోజీ రావు మాట్లాడుతూ, గూడెం గ్రామంలో నిర్వాసితుడు విష్ణు సాగర్ అకాల మరణం శ్రీశైలం నిర్వాసితుల్లో మరో విషాదం చోటుచేసుకుంది. గూడెం గ్రామానికి చెందిన నిర్వాసితుడు విష్ణు సాగర్ (పెబ్బేర్‌లో చిన్న పాలకేంద్రం నడిపుతూ కుటుంబాన్ని పోషిస్తు జీవనం కొనసాగిస్తున్నాడు) నిన్న రాత్రి 7:30 గంటలకు అకాల మరణం చెందాడు. గత రెండు రోజుల క్రిందట పూర్తిగా ఆరోగ్యంగా ఉన్న విష్ణు సాగర్, “డాగోజీరావు అన్నా%ౌ% ఇప్పటికైనా మనకు ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తుందా?” అని ప్రశ్నించిన కొన్ని గంటలకే మరణించటం నిర్వాసితుల్లో తీవ్ర వేదనకు కారణమైంది.

“నిర్వాసితులు ఎక్కడో ఒక గ్రామంలో నెలకు ఒకరు లేక ఇద్దరు ఇలా మరణిస్తున్నారు. ఎవరి పరిస్థితి ఏంటి, ఎవరికి ఏమైంది ప్రభుత్వం గానీ అధికారులు గానీ పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. విష్ణు సాగర్ మరణం మన బతుకుల్లో చినిగిపోయిన దారిలా ఉంది” అని ఆవేదన వ్యక్తం చేశారు. 98 జీవోపై ప్రభుత్వ హామీ “ఈ సమస్యలను మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి గార్ల దృష్టికి ఎన్నిసార్లో తీసుకెళ్లాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కూడా జటపోల్, కొల్లాపూర్, పబ్బేర్ ఎన్నికల ముందు బహిరంగ సభల్లో ‘98 జీవో ప్రకారం నిర్వాసితులకు న్యాయం చేస్తాం, ఉద్యోగాలు ఇస్తాం’ అని స్పష్టంగా ప్రకటించారు. కానీ ఈ మధ్యకాలంలో జటప్రోలు గ్రామానికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం 4 నెలలు గడిచినా అమలు కనిపించడం లేదు” అని చెప్పారు. “నిర్వాసితులకు ధైర్యం చెప్పాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు ”నిర్వాసితుల పరిస్థితి రోజురోజుకు అధ్వానంగా మారుతోందని తెలిపారు. “ప్రభుత్వం వెంటనే స్పందించి కలెక్టర్ల సమావేశం ఏర్పాటు చేయాలి. ముఖ్య మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించే నిర్ణయం తీసుకోవాలి. ఇప్పటికైనా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యపై స్పష్టత ఇవ్వాలి” అని అన్నారు. నిర్వాసితుల్లో ఆత్మవిశ్వాసం తగ్గిపోతోంది అన్నారు విష్ణు సాగర్ మరణం నిర్వాసితుల్లో తీవ్రమైన మనస్తాపాన్ని కలిగించింది. “ఎప్పుడు ఉద్యోగాలు వస్తాయి? ప్రభుత్వం ఇచ్చిన మాట ఎప్పుడే నెరవేరుతుంది?” అనే ప్రశ్నలు నిర్వాసితుల్లో పెల్లుబికుతున్నాయి. నిర్వాసితుల తరఫున నాయకులు ప్రభుత్వాన్ని వేడుకుంటూ

“ఇప్పటికైనా శ్రీశైలం నిర్వాసితుల దశను అర్థం చేసుకొని హామీ నెరవేర్చాలి. మరో ప్రాణం నిర్వాసితులు బలి కాక ముందే , మరో నిర్వాసిత కుటుంబానికి సంతోషాన్ని నింపాలని నిర్వాసితులు కోరుతున్నారు. తదుపరి నిర్వాసితుడు విష్ణు సాగర్ మరణం పట్ల సహచరులు వ్యక్తం చేశారు. ఆయన పార్థివ దేహానికి సహచర మిత్రులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విష్ణు సాగర్ అకాల మరణం నిర్వాసితుల మనోధైర్యంపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో, సహచరులు ఒకరికొకరు ధైర్యం. చెప్పుకున్నారు. సహచరులు మాట్లాడుతూ

“మిత్రులారా, గుండె ధైర్యంగా నిలబడండి. మన ఉద్యోగాలు తప్పకుండా పోరాటం ద్వారా సాధించుకుందాం ఎట్టి పరిస్థితుల్లోనూ అధైర్యం పడవద్దు. 67 గ్రామాలకు చెందిన నిర్వాసితులు,నిరుద్యోగులు అందరూ ఒక్కటిగా నిలబడాలి”అని. పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు ఎన్నో వచ్చాయి, ఎన్నో హామీలు ఇచ్చాయి, కానీ శ్రీశైలం నిర్వాసితులకు 30 ఏళ్లు గడిచిన ఉద్యోగాలు మాత్రం ఇప్పటికీ రాలేదు. అయితే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లావాసి అయిన రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి కావడంతో నిర్వాసితుల్లో కొత్త ఆశలు కలిగాయి” అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జటపోలు సభలో ఇచ్చిన హామీకి ఇప్పటికే నాలుగు నెలలు అవుతున్నప్పటికీ అమలు దిశగా పెద్దగా పురోగతి కనిపించకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావును విజ్ఞప్తి“మా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు మా సమస్యల గురించి చైతన్యంతో ఉన్నారు. త్వరలో కలెక్టర్ల సమావేశం ఏర్పాటు చేసి, 99 కటాఫ్ డేట్‌ను తొలగించి, శ్రీశైలం నిర్వాసితులందరికీ ఉద్యోగాలు కల్పించే నిర్ణయం తీసుకుంటారని మా ఆశ” అని నిర్వాసితులు తెలిపారు. అలాగే అతి త్వరలోనే కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి నిర్వాసితులందరికీ గుండె ధైర్యం కల్పించగలరని జూపల్లి కృష్ణారావు ను మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాం” అని అన్నారు ఈ కార్యక్రమంలో డాగోజి రావు తో గోవిందు పాటు గూడెం రాఘవేంద్ర శెట్టి శాంతయ్య సింగ్ పెద్ద మారు శ్రీనివాసులు రంగస్వామి గుమ్మడం సుధాకర్ యాపర్ల దామోదర్ వెంకటం పల్లి నరసింహ కొత్తకోట కృష్ణ పెద్ద మారు ఆటో షాలు జహంగీర్ భాష కొప్పునూరు మద్దిలేటి అనిల్ కుమార్ వెల్లటూరు ఆనంద్ సురేష్ విష్ణు సాగర్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాతకు అడుగడుగున అవస్థలే....

**మాగనూర్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి)**

ఎంతగానో కష్టపడి చెమటోడ్చి పండించిన పత్తి పంటను ప్రభుత్వం కొనలేక రైతన్నలు ఇబ్బందుల పాలు చేయడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతన్నలకు అన్ని కష్టాలే మిగిలాయని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మక్తల్ నియోజకవర్గంలోని మాగనూరు మండలం వడ్వాట్ రోడ్ లో ఉన్నటువంటి బసవేశ్వర జిన్నింగ్ మిల్లులో రైతుల వద్ద పత్తి కొనుగోలు కోసం స్లాట్ బుక్ చేసుకోగ పత్తి కొనుగోలు నిలిపివేయడంతో, ఆగ్రహించిన రైతన్నలు పత్తిని వెంటనే కొనుగోలు చేయాలని





జాతీయ రహదారిపై నిరసనకు దిగారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హుటాహుటిన అక్కడికి చేరుకొని రైతుల పక్షాన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతుల పండించిన పంటను కొనుగోలు చేయడం లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని, రైతన్నలు పొలంలో పండించిన పంటను మాత్రమే కొనుగోలు కేంద్రాలకు ఇస్తున్నారు తప్ప, ఇతర పంటను తీసుకురావడం లేదని అన్నారు. ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం, ఏడు క్వింటాలు కొంటామని కొరవీలు పెట్టి, ఏడు క్వింటాలు సైతం కొనుగోలు చేయకుండా, రైతులను ఇబ్బంది పాలు చేస్తుంద న్నారు. వరి కొనుగోలు చేయడంలో కూడ రైతుల ను ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇబ్బందుల పాలు చేస్తు న్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రాష్ట్రానికి కష్టాలతో పాటు, రైతన్నలకు కష్టాలు తప్పడం లేదని మాజీ ఎమ్మెల్యే చిట్టెం చెప్పుకొచ్చారు.